# బిలీవర్స్ ఈస్టర్న్ చర్చ్

మెట్రోపాలిటన్ కార్యాలయము, సినడ్ సెక్రటేరియట్, సెయింట్ థామస్ కమ్యూనిటి, తిరువల్ల, కేరళ, భారతదేశం.

## కాపరి పత్రిక

జూలై / ఆగస్టు 2023

ఆర్చ్ బిషప్‌లకు, బిషప్‌లకు, ప్రీస్ట్‌లకు, డీకన్ ఫాదర్‌లకు, ఇవాంజెలిస్ట్‌లకు, ఆర్డర్ ఆఫ్ సిస్టర్స్‌కు మరియు ప్రపంచవ్యాప్తంగా ఉన్న బిలీవర్స్ ఈస్టర్న్ చర్చ్ విశ్వాసులందరికి తండ్రి కుమార పరిశుద్ధాత్మ నామములో శుభములు మరియు వందనములు. ఆమెన్! +

క్రీస్తునందు అత్యంత ప్రియమైనవారలారా,

మనము రూపాంతర కాలములోనికి ప్రవేశించబోవుచున్నాము, దీనిని మనము ఆచరించుచుండగా మన ప్రభువైన యేసుక్రీస్తు రూపాంతరము చెందియున్నాడు (పరి. మత్తయి 17:1–8) ఇది ఆయన దైవిక మహిమను బయలుపరుస్తుంది అని మనము జ్ఞాపకము చేసుకోవాలి. ఈ వేడుక మనము మరింతగా దేవుని దైవిక స్వభావములోనికి రూపాంతరము చెందబడాలి అనే మన ఆర్థడాక్స్ క్రైస్తవ జీవితము యొక్క లక్ష్యమును మనకు గుర్తు చేస్తుంది (2 కొరింథి 3:18). ఈ ప్రక్రియను సాధారణంగా 'డిఫికేషన్ – దైవముగా ఎంచుట' లేదా 'థియోసిస్ – దైవసమానుడు' అని పిలుస్తారు. అయితే, ఇట్టి స్థాయిని మనము ఎలా సాధించగలము?

### 1. యేసు మనకు ప్రామాణికముగా మార్చబడాలి

ఆదిమ విశ్వాసులు జీవించిన జీవిత విధానమును బట్టి వారు క్రైస్తవులు అని పిలువబడ్డారు (అపొస్తలుల కార్యములు 11:26). నిజానికి ఆదిమ సంఘ పితరుడైన సెయింట్ ఇగ్నేషియస్ మరియు సంఘము యొక్క బిషప్ తమకు తాము దేవుని-మోయువారు (గాడ్-బెయరర్) అని పిలువబడినారు! నేడు, మన చుట్టూ ఉన్నవారు మనలను జాగ్రత్తగా గమనిస్తే, వారు మనలను ఏమని పిలుస్తారు? ఒకవేళ వారు మనలను వదరుబోతులు, కోపపడువారు, ధనాపేక్షగలవారు, తిరుగుబాటుదారులు, అహంకారులు లేదా కరుణ లేనివారు అని పిలుస్తారా? లేదా క్రైస్తవులు అని పిలుచుటకు నిజముగా మనము యోగ్యులుగా ఉన్నామా?

మనము క్రీస్తును పోలిన వైకరిని మరియు ప్రవర్తనను కలిగియుండలేకుండుటను గూర్చి అనేక సాకులు చెప్పవచ్చు, కానీ మన మాదిరి యేసే అయియుండాలి. "ప్రభువైన యేసు, నీ నామమునకు మహిమ తీసుకునివచ్చుటకు, నేను నీ వలే మారాలనేదే నా కోరిక" అనేదే మన లోతైన వాంచయైయుండాలి. అనగా ఇకపై మనము ఎప్పటికినీ మన మన సంస్కృతిని, మన కుటుంబ నేపథ్యమును, మన గతకాల వైఫల్యాల మరియు ఇతర వ్యక్తుల పేలవమైన లేదా బలహీనమైన ఉదాహరణలను - మనలాగే ఉన్నాయి అనడానికి సాకులుగా ఉపయోగించము. మనము ఓటమిని ఎదుర్కొను ప్రతిసారీ, 'ప్రభువైన యేసుక్రీస్తు, దేవుని కుమారుడా, పాపినైన నాపై కనికరము చూపుము' అనే యేసు ప్రార్థనను తప్పక ప్రార్థించుకోవాలి.

**2. ఇతరులు దేనిని అనుసరిస్తున్నారు అనేదానిని పరిగనలోనికి తీసుకొనక పరిశుద్ధ లేఖనాలకు తప్పక విదేయత చూపుటకు మనము నిర్ణయమును తీసుకోవాలి.**

మీరు నన్ను ప్రేమించిన యెడల నా ఆజ్ఞలను గైకొందురు (పరి. యోహాను 14:15) అని ప్రభువైన యేసు సెలవిచ్చాడు. కావున, మనము అయన మాటకు విదేయత చూపుట ద్వారా దేవుని యెడల కల్గియున్న ప్రేమను వ్యక్తపరచవచ్చు. అయితే అట్టి భావనను మనము కల్గియున్నప్పుడు – ఒకవేళ వ్యర్థమైన మాటలు మాటలాడువారు ఎవరైన ఉన్నయెడల, వారితో మనము ఏకీభవించము. ఒకవేళ అధికారమునకు లోబడకుండా ఎవరైన యుండినయెడల లేదా విమర్శతో కూడుకొనిన స్ఫూర్తిని ఎవరైన కనుపరచిన యెడల, అట్టివారితో మనము పొత్తు కలుపుకోము. అలా ఎందుకు చేస్తాము? ఎందుకనగా మనము దేవుని కట్టడలు ఉపదేశించు విధముగా ఆయన చిత్తమును జరిగించుటను ఎన్నుకున్నాము కాబట్టియే. అందువలననే మనకు పరిశుద్ధ లేఖనములు ఉపదేశించువిధముగా మనము ఉపవాసము చేస్తాము, ప్రార్థనలు జరిగిస్తాము మరియు అర్పణలను అర్పిస్తుంటాము.

**3. చెడు సహవాసమును త్రోసివేయుము.**


“నీ స్నేహితులు ఎవరో నాకు చెబితే, నువ్వు ఎవరు అనేది నేను నీకు చెబుతా” అనే ఒక పురాతనమైన సామెత ఉండింది. అయితే మనము మన సమీప స్నేహితులు ఎవరున్ననూ లేదా మన సమయాన్ని ఎవరితో గడిపిననూ దానిని గూర్చి అంతగా పట్టించుకోవలసిన అవసరము లేదని భావిస్తుంటాము. కానీ ఇదే శత్రువు యొక్క మోసాలలో అత్యంత శక్తివంతమైనది. ఏలయనగా, అట్టివారి ప్రతికూల ప్రవర్తన, క్లిష్టకరమైన మనస్సు మరియు తిరుగుబాటు వైఖరి మనలను కొద్దికొద్దిగా విషపూరితం చేసే అవకాశముంటుంది. కావుననే ‘సహోదరులారా, మావలన పొందిన బోధన ప్రకారముకాక అక్రమముగా నడుచుకొను ప్రతి సహోదరుని యొద్దనుండి తొలగిపోవలెనని మన ప్రభువైన యేసు క్రీస్తు పేరట మీకు ఆజ్ఞాపించుచున్నాము’ (2 థెస్సలొనీకయులకు 3:6) అని పరిశుద్ధుడైన పౌలు ఆజ్ఞాపించాడు. గనుక ‘మోసపోకుడి. దుష్టసాంగత్యము మంచి నడవడిని చెరుపును.’ (1 కొరింథీయులకు 15:33).

క్రీస్తునందు నాకు ప్రియమైన పిల్లలారా, మనము రూపాంతర ఉత్సవమును ఆచరించుచుండగా, మనము తన కుమారుడైన యేసుక్రీస్తు యొక్క స్వారూప్యములోనికి మార్చబడి, ఆయన దేవస్వభావమునందు పాలివారగునటను దేవుడు కోరుచున్నాడు అను విషయమును మనము ఎన్నటికినీ మరువకూడదు (2 పేతురు 1:4).

భారతదేశములోని మణిపూర్ రాష్ట్రములో శాంతి నెలకొనడానికి మరియు బహు కఠినమైన సమయాలగుండా వెళ్ళుచుండగనూ అక్కడున్న మన సహోదర-సహోదరీలు నిబ్బరముగాను, ధైర్యముగాను మరియు క్రీస్తునుపోలి నడుచుకొనుట కొరకు మనము ప్రార్థించుదము.

అలాగుననే, మన సెమినరీలలో శిక్షణ పొందుకొని పరిశుద్ధ సంఘమునకు సేవ చేయుట కొరకు ఎంపికచేయబడిన మన యవ్వన సహోదరి-సహోదరుల కొరకు మరియు కరుణా సహోదరీల (సిస్టర్స్ ఆఫ్ కంపాషన్) కొరకు సతతముగా ప్రార్థించుదము.

పరిశుద్ధ సంఘ పరిచర్యలో,
క్రీస్తునందు మీ ఆత్మీయ తండ్రి,



అథనాసియస్ యోహాన్ I మెట్రోపాలిటన్

**తేది:** 25 జూలై 2023
**స్థలము :** హోలి సినడ్

---

**గమనిక:** దయచేసి స్థానిక సంఘాలలోని విశ్వాస సమూహము యొక్క ఉత్తేజనము కొరకు తప్పక చదివి వినిపించగలరు.